# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 29 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 6




## రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

2

# విచ్చలవిడిగా ఏరులై పారుతున్న కల్తీ కల్లు?

లైసెన్స్ లేని దుకాణాలు ఎన్నో..?

కంటికి ఆమడ దూరంలో ఎక్సైజ్ శాఖ

సమయానికి ఫోన్లు చేస్తే స్పందించని వైనం..?

ఇలాంటి చర్యలు ఎందుకు సొంకేతం? ప్రోత్సహిస్తున్నారా..?

ఎక్సైజ్ శాఖ అటువైపు ఊసే లేదు..?

విచ్చలవిడిగా కల్తీతో కుటుంబాల్లో కల్లోలం..!

పేద మధ్యతరగతి వాళ్ళు టార్గెట్ చేస్తున్న వైనం..?

యువత వ్యసనానికి అలవాటు..?

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో తతంగం..?

తనిఖీల పేరుతో కాలయాపన..?

కల్తీ బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 28.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత పక్షం రోజుల క్రితం జిల్లావ్యాప్తంగా కల్తీకల్లు పై ఉక్కు పాదం మోపిన జిల్లా యంత్రాంగం అదేవిధంగా యావత్ రాష్ట్రాన్ని కదిలించిన ఘటన దీనిపై స్పందించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్ లు, ఎక్సైజ్ శాఖ, కట్టుదిట్టం చేశారు. ఇంతవరకు సబబు, ఏం లేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కట్టుదిట్టంగా కల్తీ ని అరికట్టడంలో నో కాంప్రమైజ్ అనే రీతిలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్సైజ్ శాఖను మంతలించారు. అదే మందలింపు ఇప్పుడు కాస్త ఎక్కువైపోయిందేమో..? నిమ్మకు నీరెత్తినట్టు కాలయాపన చేస్తున్న ఎక్సైజ్ శాఖ ఫోన్ చేసినా స్పందించని అధికారులు, ఎక్సైజ్ శాఖ ఉన్నట్టా లేనట్టా? జిల్లా పాలనాధికారి దీనిపై స్పందిస్తారా లేదా? ఈ కల్తీ కల్లు వల్ల ఎన్నో కుటుంబాలు కల్లోలం లో కూరుకు పోతున్నాయి. అదేవిధంగా లైసెన్స్ లేని దుకాణాలు చెట్ల పొదలలో, రోడ్డుకు ఇరువైపులా , అదేవిధంగా చాటుగా గుర్తు చప్పుడు కాకుండా

..మిగతా 2లో

# ఎల్ఆర్ఎస్ తెచ్చిన తంటా.. వందల ప్లాట్లు నిషేదితా జాబితాలోకి!



ఆందోళన చెందుతున్న సామాన్య ప్రజలు .. డాక్యుమెంట్లు అప్లోడ్ చేసిన మళ్లీ అదే తంతు..

6





## రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 28.** సోమవారం నిజాంసాగర్ మండలం లోని గోర్గల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోళ్లు జరిగిన వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ, వంటి ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. రైతుల మాట్లాడుతూ, లారీల కొరత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బిక్షపతి, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలు జరిగే స్థలాలను పరిశీంచిన అధికారులు

**ఎల్లారెడ్డి ఏప్రిల్- 28( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలం పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే స్థలాలను సోమవారం అధికారులు పరిశీలించారు. ఆర్ అండ్ బి, మున్సిపల్, ఆర్టీసీ, పంచాయతీరాజ్ శాఖ, పోలీస్ శాఖ అధికారులు ప్రమాదాలు జరిగిన స్థలాలను పరిశీలించి ప్రమాదం జరగడానికి గల కారణాలను విశ్లేషించారు. ఎల్లారెడ్డి, జంగమాయి పల్లి, మీసన్ పల్లి, గండిమసానిపేట్, వెల్లుట్ల తదితరుల రోడ్లను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నివారణ చర్యల నివేదికను తయారు చేశారు. నివేదికను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకు పంపుతామని సిఐ రవీంద్ర నాయక్, ఎస్ఐ మహేష్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శిగా పెద్ద పోతన్నగారి రాములు



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 28:** కామారెడ్డి తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శిగా పెద్ద పోతన్నగారి రాములు నియామకం మున్నూరుకాపు యువత రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాదులో ఆదివారం ఉదయం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు కులం కోసం అనునిత్యం పాటుపడుతున్న కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలం టేకరియల్ గ్రామానికి చెందిన శ్రీ పెద్ద పోతన్నగారి రాములు ని రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ నియామక పత్రానీ విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో మున్నూరు కాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి అనిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ లవకుమార్ రాష్ట్ర కార్యదర్శి దొంగి శ్రీనివాస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మామిడి బాలకృష్ణ గారు ఈ సమావేశంలో పాల్గొన్నరు.

# విచ్చలవిడిగా ఏరులై పారుతున్న కల్తీ కల్లు?

**మొదటి పేజీ తరువాయి...**

కల్తీని సప్లై చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా దండుకుంటున్న వైనం.. ఇలాంటి ఘాటుకాన్ని చూస్తూ కూడా పట్టించుకోని ఎక్సైజ్ శాఖ, కల్తీ బాబులపై వీరిపై చర్యలు లేనట్టేనా ఇప్పటివరకు ఎన్ని కేసులు చేశారు. ఎన్ని దుకాణాలపై శాంపిల్ సేకరించారు. వాటి రిపోర్టు వివరాలు వెల్లడించని వైనం?

### ముఖ్యంగా ఓ మండల కేంద్రంలో..?

బస్టాండ్ కు పది మీటర్ల దూరంలో కళ్ళు కాంపౌండ్, పక్కనే గుడి, అదేవిధంగా 100 మీటర్ల దూరంలో గ్రామపంచాయతీ, ఇంకా చెప్పుకుంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అదేవిధంగా ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం వెనకాలే పది మీటర్ల దూరంలో మరో కళ్ళు దుకాణం అంతేగాక రైతు వేదిక పక్కనే, ఇదే ఎంపీడీవో కార్యాలయం గేటు ముందే మరో కలు దుకాణం..? అంతేగాక మండల తాసిల్దార్ కార్యాలయం కు ఆనుకొని మరో కళ్ళు కాంపౌండ్ , అంతేగాక ఆర్ అండ్ బి రోడ్డు ఆనుకొని మరో కళ్ళు దుకాణం ఇలా విచ్చలవిడిగా కల్లు కాంపౌండ్లు వెలిశాయి. అదేవిధంగా కళ్లు కాంపౌండ్ నుండి నేరుగా 50 మీటర్ల దూరంలో పోలీస్ స్టేషన్, చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలకు సుమారు 500 మీటర్ల దూరంలో ఉండాల్సిన కళ్ళు దుకాణాలు ఇప్పుడు పాఠశాల 16 కూడా ఆనుకొని నడుస్తున్నాఈ. ఇంత విచక్షణహితంగా నడుస్తున్న ఈ దుకాణాలపై ఇప్పటివరకు చర్యలు తీసుకున్న దాఖలాలు ఉన్నాయా..? మండల కేంద్రంలో సుమారు అదే పరిధిలో ఒకే గ్రామంలో 9 దుకాణాలు నడుస్తున్నాయి అంటే ఎవరికి అనుసనాల్లో ఇంత సాగుతున్న ఎక్సైజ్ శాఖ కన్నితి చూడని వైనం, వీలు చేసే పని గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతున్న వైనం? ఇంత నిర్లక్ష్యమా..? మానవత్వం లేదా పట్టించుకోకపోవడంపై మీకు స్పందన ఏమిటి అని ఫోన్ చేస్తే ఫోన్లో స్పందన కరువు, ఆఫీస్ కి వెళ్తే ఫీల్డ్ మీదికి వెళ్లారు అని సమాచారం?

### అదేవిధంగా ఇంకో మండల కేంద్రంలో..?

ఇక్కడ కల్లు దుకాణానికి లైసెన్స్ లేకపోవడంతో ఇటీవల సీజ్ చేసిన విషయం తెలిసిందే అయినా బ్లాక్‌లో యదేచ్ఛగా అమ్ముతున్న ఉగ్రవాయి మైసమ్మ పరిధిలో నీ కల్లు దుకాణంలో విచ్చలవిడిగా కల్తీ కల్లు, ఏరులై పారుతుంది. పట్టించుకునే నాధులే లేక కల్తీ మందు బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలు గా చలామనవుతున్నారు. వీరికి రాజకీయ అండదండలు ఉన్నాయా లేక అధికారుల అండదండలతో రోజురోజుకు పేట్రేగిపోతున్న వైనం

### కల్తీ కల్లు ఇలా తయారు..?

వాస్తవంగా ఈ పరిధిలో ఉన్న దుకాణాలలో గీత కార్మికులు నికార్సేన కళ్ళు ప్రతిరోజు 30 నుండి 40 లీటర్లు మాత్రమే అని సమాచారం. అయితే తదుపరి కల్తీ బాబులు ఈ యొక్క సహజమైన కళ్ళు లో అన్నజోలం, డైజీ ఫామ్, యూరియా, నిద్ర మాత్రలకు వాడే రెస్టిల్ 0-5, 0-10, ఈస్ట్, పేస్ట్ డబ్బాలు లాంటి వ్యర్థ పదార్థాలతో ఏర్పాటు చేసిన ద్రవపదార్థాన్ని కల్లుగా మార్చి రోజుకు ఈ యొక్క పరిధిలో ఉన్న దుకాణాలలో సుమారు 3 లీటర్ల నుండి 5వేల లీటర్ల వరకు కల్తీకలు తయారుచేసి అమ్ముతున్న వైనం?

### ప్రభుత్వ ఆదాయానికి గండి

ఈ పరిధిలో ఎక్సైజ్ శాఖ హుసే లేక మందు బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా రోజురోజుకు పేట్రేగిపోదు కల్తీ మయంగా మభ్యపెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ , యువతను చెడు దారి పట్టిస్తూ, ప్రజలకు నాణ్యమైన కళ్ళు అమ్మ లేక, ముస్తేదారులు వారికి నచ్చిన వారిని పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు దుకాణాలను నడిపిస్తూ ప్రభుత్వానికి సంబంధం లేని విధంగా, ఎక్సైజ్ శాఖ కళ్ళు కప్పి, ప్రజల ప్రాణాలతో చలాట మాట్లాడుతున్న వైనం.

### రోడ్డుకు ఇరువైపులా..!

కల్తీ విచ్చలవిడిగా రాష్ట్ర రహదారి కామారెడ్డి నుండి కరీంనగర్ జిల్లా రెండు జిల్లాలను కలిపే రోడ్డు రహదారిపై విచ్చలవిడిగా ఏరులై పారుతుంది. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఈ తతంగం జరుగుతున్న పట్టించుకున్న వైనం లేకపోలేదు.



ఎక్సైజ్ శాఖ అటువైపు ఊసే లేదు,

### రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలలో కల్లోలం..?

కల్తీ కళ్ళు సేవించి డ్రైవింగ్ చేస్తూ రాష్ట్ర రోడ్డుపై అనేక రోడ్డు యాక్సిడెంట్లు జరుగుతున్న సందర్భాలు అనేకం అయినా ఈ యొక్క కల్తీకి అడ్డుకట్ట వేయలేని వైనం, ఇలా కల్తీకల్లు సేవించి వాహనాలు నడిపి ఇటు మందుబాబులు అటు రోడ్డుపై ప్రయాణించే ప్రజలు చాలా సందర్భాలలో రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు లేకపోలేదు..?

### ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోంది..?

కాలయాపన చేస్తున్న ఎక్సైజ్ శాఖ ఆ దుకాణాలపై అతి ప్రేమ ఎందుకు, మిగతా షాపులపై సవతి ప్రేమ చూపిస్తూ, ఆ యొక్క గ్రామాల పరిధిలో ఉన్న ముస్తేదారులతో కుమ్మక్కయ్యారా..? అని అనుమానాలు ప్రజలను రేకెత్తిస్తున్నాయి. దీనికి సమాధానంగా ఇప్పుడైనా ఎక్కడైనా ఏ షాప్ లో నైనా తనిఖీలు చేసిన సందర్భంగా లేవు? చేసిన నామమాత్రం గానీ తనిఖీల పేరుతో కాలయాపన?

### ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకున్న సందర్భాలు..?

కల్తీ కల్లు ఏరులై పారుతున్నప్పటికీ జిల్లా కేంద్రానికి కూతవీడు దూరంలో ఉన్న ఎక్సైజ్ శాఖ అధికారులు కానీ ప్రొహిబిషన్ అధికారులు ఎవరు కూడా కన్నెత్తి చూడని వైనం..? సామాన్య మధ్యతరగతి పేద కుటుంబాలు రోడ్డు పాలవుతూ ఆరోగ్యం దెబ్బతిని కుటుంబాలలో, గొడవలకు అనేక కారణాలను రేకిస్తున్న కల్తీకల్లు పై చర్యలు ఎక్కడ? ఇప్పటివరకు ఎక్సైజ్ శాఖ ఆ పరిధిలో ఉన్న దుకాణాలపై కేసులు చేసిన దాఖలాలు లేవు ఎందుకని నికార్సైన కళ్ళు అమ్ముతున్నారని ప్రజలను మభ్యపెడుతున్న ముస్తేదారులు?

### సమయపాలనకు అడ్డు అదుపు లేదు..?

సమయపాలన విషయానికి వస్తే ఇష్టం వచ్చిన సమయానికి తీయడం వారికి నచ్చిన అర్ధరాత్రి సమయంలో కూడా కళ్ళు దుకాణాలు ఏదేచ్ఛగా నడిపిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వానిబంధనలను తుంగలో తొక్కి, ఇష్టానుసారంగా సమయపాలన లేకుండా పట్టించుకున్న దాఖలాలు లేవు

### యువత పెడదారి పడుతుంది..?

యుక్త వయసు రాగానే నేటి సమాజంలో యువత వ్యసనాలకు అలవాటు పడి మద్యంపై లేదా కల్లు ను తోటి మిత్రులతో యువకులు సేవించడం వలన వ్యసనానికి అలవాటు పడి ఇటు చదువులు సరిగ్గా చదవక, విద్య ఉపాధి అవకాశాలకు దూరమంటూ కుటుంబాలలో తల్లిదండ్రులకు భారంగా మారి, రోజురోజుకు చెడిపోతున్న యువత,

### జిల్లా పాలన అధికారి స్పందించే నా..?

ఇప్పటికైనా యువతని చెడుదారి పట్టనీయకుండా ప్రభుత్వ పాలన అధికారి తక్షణమే చర్యలు తీసుకొని కల్తీ దుకాణాలను తనిఖీ చేయించి శాంపిలను సేకరించి తక్షణమే దుకాణాలను సీజ్ చేయవలసిందిగా మేధావి వర్గం భావిస్తోంది.

## అనుమతులు లేని ప్రవేట్ విద్యా సంస్థలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలి



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 28:** కామారెడ్డి అనుమతులు లేకుండా ప్రచారాలు నిర్వహిస్తున్నటువంటి విద్యా సంస్థల పైన విద్యాశాఖ చర్యలు తీసుకోవాలిఏఐ ఎఫ్ డిఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ రాష్ట్ర విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా కామారెడ్డి పట్టణంలో కొన్ని విద్య సంస్థలు విద్యార్థులను మా విద్యాసంస్థల్లో చేర్పించేలా అంటూ ఇంటింటి ప్రచారం చేస్తూ విద్యను వ్యాపారి కారణ చేసే విధంగా విద్యాసంస్థలు అడవులు వేస్తున్నాయని అఖిల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ డిమాండ్ చేశారు దీనివల్ల రేపు పర్మిషన్ రాకపోతే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఇప్పటికీ గుర్తు లేకుండా అనేక విద్యాసంస్థలు వారు ఏదేచ్ఛగా మా విద్యాసంస్థల్లో చేర్పించండి అంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేస్తున్నారని ఈ సరైన పద్ధతి కాదని అన్నారు విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన స్కూల్లో గాని కాలేజీలో గాని చేరే అవకాశం ఉందన్నారు కానీ ఎన్నికల్లో రాజకీయ నాయకులు విద్యాసంస్థల నుండి ఇలా చేయడం సరి కాదని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఏవైతే గుర్తింపు లేని అలాగే నూతనంగా ఇప్పుడు కొత్తగా ఓపెనింగ్ చేస్తున్న స్కూళ్లపై దృష్టి అలాగే ఎక్కడికక్కడ వాళ్లకు ఇష్టం వచ్చినట్టు ఫ్లెక్సీలు బోర్డింగ్లు ఏర్పాటు చేస్తున్నటువంటి విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్యార్థి సంఘం మధ్యలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు



## జొన్నలు దళారులకు అమ్మొద్దు

### సొసైటీ చైర్మెన్ ఏగుల నర్సింలు

**ఎల్లారెడ్డి, ఏప్రిల్- 28( ప్రజా జ్యోతి)** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన జొన్నపంటను దాళారులకు అమ్మొద్దని ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింలు అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలోని బిక్కనూర్ లో ఏర్పాటు చేసిన జొన్నల సబ్ సెంటర్ ను సొసైటీ చైర్మెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...కొనుగోలు కేంద్రాల్లోనే జొన్న అమ్మి గిట్టుబాటు ధర పొందాలని జొన్న రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సాయిరెడ్డి, బాపురెడ్డి, శ్రీకాంత్, మహేందర్, మైసయ్య రైతులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్వో

**రామారెడ్డి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డాక్టర్ ప్రభుకిరాన్ డిప్యూటీ డిఎంహెచ్వో, పర్యవేక్షించారు. టిబి,ఎన్విబిడిసిఫార్మసీ ల్యాబ్ ఇన్ వర్డ్ గదులను ప్రత్యేకంగా పరిశీలించారు. అంతేగాక సమయానికి వైద్య సిబ్బంది హాజరుకావాలని ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని ఎండ తీవ్రతలు ఉన్నందున ప్రజలకు అందుబాటులో సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో బీఆర్ఎస్ జండా పైపు చోరీ




**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 28:** కామారెడ్డి బిఆర్ఎస్ జండా ఆవిష్కరించి మేము వెళ్ళగానే జండా పైపును గుర్తు తెలియని దుండగులు ఎత్తుకుపోయారని ఈ విషయంపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని బిఆర్ఎస్ పట్టణ ప్రచార కార్యదర్శి సీనియర్ నాయకులు ఆనరాశి గిర్ని వెంకటి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు వినాయక నగర్ ఇందిరానగర్ బి ఆర్ఎస్ నాయకులము తెలంగాణ రాష్ట్ర 25 వ రజతోత్సవ సభకు వెళ్లే ముందు జండా ఆవిష్కరణ చేసి చలో వరంగల్ కార్యక్రమానికి వెళ్లడం జరిగినదన్నారు రాత్రి కామారెడ్డికి వచ్చి సోమవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు తీన్ చౌరస్తా వద్దకు వెళ్లి తెలంగాణ జెండాను చూసేసరికి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఆ జెండా పైపు లేకపోవడంతో మా కార్యకర్తలను విచారణ చేసిన అనంతరం ఎవరు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది అన్నారుసోమవారం ఉదయం కామారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. కావున జండా పైపును దొంగలించిన వ్యక్తులపై కఠిన చర్య తీసుకొని వారిపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరడం జరిగిందని పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**రాజంపేట ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కామారెడ్డి హెూటల్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు బాలయ్య, షేక్ అబ్దుల్, రాములు, అరుంధతి మేడం, గోపాల్, బొర్రా రాజు గౌడ్తో పాటు విద్యార్థులైన సతీష్, రమేష్, ప్రతాప్, నరేష్, విజయ్, మల్లేష్, కిషోర్, లక్ష్మణ్, శ్యాం తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తమ బోధనా రోజుల్లోని జ్ఞాపకాలను, విద్యార్థులతో గడిపిన సంతోషకర క్షణాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు.పూర్వ విద్యార్థులు తమ చదువు రోజులలో జరిగిన ఆసక్తికర ఘటనలను, తమ ఉపాధ్యాయుల నుండి నేర్చుకున్న జీవన విలువలను నెమరు వేసుకున్నారు. "మా గురువులు మాకు విద్యతో పాటు క్రమశిక్షణ, జీవన నైపుణ్యాలను నేర్పించారు. ఈ సమ్మేళనం మా బాల్యాన్ని, ఆ రోజులను మళ్లీ గుర్తు చేసింది," అని ఒక పూర్వ విద్యార్థి తెలిపారు.కార్యక్రమంలో ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విందు భోజనం ఏర్పాటు చేయగా, పాత స్నేహాలు మళ్లీ బలపడ్డాయి. ఈ సమ్మేళనం పాఠశాల జ్ఞాపకాలను పునర్జన్మించినట్లు పాల్గొన్నవారంతా సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా భీరప్ప కామరథిల కల్యాణ మహోత్సవం



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 28** పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలో బీరప్ప కామరతిల కల్యాణ మహోత్సవాన్ని సోమవారం మల్లికార్జున కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావ్ నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యేను మల్లికార్జున కురుమ సంఘం వారు గొంగళి కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ ....బీరప్ప కామరథిల కల్యాణ మహోత్సవాలు ఈ నెల 23న ప్రారంభమయ్యాయని మే 2న ముగుస్తాయని తెలిపారు.ఈ ఉత్సవాలు కురుమ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థుల సహాకారంతో వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం, పెద్ద కొడపగల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మండ్లు, మహేందర్ రెడ్డి,నాయకులు మల్లప్పపటేల్, సాయిరెడ్డి,పాపిరెడ్డి, మలేష్, సాయిలు, లింగం,చుట్టు పక్కల గ్రామాల ప్రజలు,బంధువులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కామారెడ్డి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 28:** కామారెడ్డి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పహల్గావ్ లో జరిగిన సంఘటనకి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఇలాంటి ఉగ్రవాదుల చర్యలు ఇకముందు సాగకుండ సరైన చర్యలు తీసుకోవాలని మోడీని వెంట మేమందరం దేశం యావత్తు ప్రజలు మోడీకి తోడుగా ఉంటామని ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు



## పేకాటరాయుల అరెస్టు

### 60 వేల 400 వందల రూపాయల నగదు, రెండు బైకులు, తొమ్మిది సెల్ఫోన్లను సీజు దేవునిపల్లి ఎస్ఐ రాజు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 28.** పేకాట ఆడుతున్నారని నమ్మదిగిన సమాచారం రాగా అక్కడికి వెళ్లి చూడగా 9 మంది పేకాటతో కనిపించడంతో వారి వద్ద నుండి నగదు తో పాటు బైకులు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. దేవనపల్లి పీఎస్ పరిధిలోని దేవి విహార్ ఫేస్ 3లో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా దీని విషయమై నేను నా సిబ్బందితో వెళ్లి అక్కడ రైడ్ చేయగా తొమ్మిది మంది వ్యక్తులు వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. వారి నుండి 60 వేల 400 రూపాయల నగదు రెండు బైకులు తొమ్మిది సెల్ఫోన్లను సీజు చేయడం జరిగింది. దేవనపల్లి పీఎస్ పరిధిలో ఎవరైనా పేకాట ఆడిన, గంజాయి సేవించిన, గంజాయి అమ్మిన వటి వివరాలను మాకు ఇచ్చినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము ఎవరైనా ఈ నేరాలకు పాల్ప పడినట్లు అయితే వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కామారెడ్డి టౌన్ ప్రజాజ్యోతి న్యూస్ ఏప్రిల్ 28:** కామారెడ్డి వివేకానంద పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2001 2002 బ్యాచ్కు చెందిన పదవ తరగతి విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు గుర్తుచేసిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు వారు బోధించిన పాటలు క్రమశిక్షణ వల్ల ఈరోజు సంతోషంగా ఉద్యోగాలను వ్యాపారాల్లో స్థిరపడి ఉన్నామని జ్ఞాపకాలని గుర్తు చేసుకుంటూ గురువులకు అభివాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో శాలిని శిల్ప తదితరులు పాల్గొన్నారు



## గాంధీ విగ్రహానికి పార్ట్ టైం అధ్యాపకుల వినతి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 28.** తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ పార్ట్ టైం అధ్యాపకులు ఏడవ రోజు సమ్మెలో భాగంగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు మాట్లాడుతూ, గాంధీ దృష్టిలో విద్య అనేది సమానత్వం సాధించడానికి ఒక సాధనమని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గాంధీ అభిప్రాయ పడ్డారు. విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకుల విద్య దేశాభివృద్ధికి తోడ్పడుతుందనీ, అలాంటి విశ్వవిద్యాలయాలలో నేడు పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు. తమకు ఇప్పటివరకు కనీస వేతనం కూడా లేదని అన్నారు. జి.ఓ 21 ని సవరించి తమ సర్వీసులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇకనైనా పార్ట్ టైం అధ్యాపకుల న్యాయపరమైన డిమాండ్లను గుర్తించి తమకు న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.



## శివాయిపల్లి ఐకెపి సెంటర్‌లో ధాన్యం లోడింగ్ ప్రారంభం

**రాజంపేట ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామంలోని ఐకెపి సెంటర్‌లో మొదటి వరి ధాన్యాన్ని లోడింగ్ చేయడం ప్రారంభించారు. మొత్తం 156 కింటాళ్ల ధాన్యాన్ని లోడింగ్‌కు సిద్ధం చేసి, సంబంధిత బస్వాన్నపల్లి గ్రామానికి చెందిన సీతారామ రైస్ మిల్లుకు పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రైతులకు సూచిస్తూ, తమ తమ ధాన్యాన్ని సకాలంలో సెంటర్‌కు తరలించి సహకరించగలరని కోరారు. కార్యక్రమంలో ఐకెపి అధ్యక్షురాలు లక్ష్మి, సీసీ శ్రీనివాస్, నిర్వాహకులు విట్టల్, వీఓఏ లత పాల్గొన్నారు. గ్రామ రైతులు పెద్ద ఎత్తున హాజరై ధాన్యాన్ని సెంటర్‌కు తరలించారు.

# భారతీయుల సాంస్కృతిక ప్రతిబింబం నృత్యం





### ఏప్రిల్ 29 అంతర్జాతీయ నృత్య దినోత్సవం

### గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత

**రామారెడ్డి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అనుసరించి వాత్సాయన గ్రంథం ఆధారంగా రూపొందిన 64 కళలలో ఒకటి నృత్యం. మనసుకు వినసొంపైన సంగీతం వినబడితే శరీరం అప్రయత్నంగా లయబద్ధంగా కదులుతుంది. దానినే నృత్యం /నాట్యం అంటారు. 1760లో రచయిత, ఆధునిక ఫ్రెంచ్ నృత్య నాటికల సృష్టి కర్త అయిన జీన్ జార్జెస్ నోవెర్రీ జన్మదినాన్నిపురస్కరించుకొని యునెస్కో ఏప్రిల్ 29ని 'అంతర్జాతీయ నృత్య దినం' గా ప్రకటించింది. యునెస్కో సంస్థ ఎన్.జి.ఓ ఐన ఇంటర్నేషనల్ డాన్స్ కమిటీ ప్రతిపాదనతో నృత్య దినోత్సవాన్ని 1982 నుంచి జరుపుతున్నారు. నృత్య కళారూపం నివేదించడానికి, ప్రపంచీకరణను రాజకీయ, సాంస్కృతిక, జాతి అడ్డంకులను అధిగమించడానికి, సాధారణ భాషలో గల నృత్య రీతులు గల ప్రజలందరినీ ఒకే చోటికి తేవడానికి కృషి చేయడం ఈ నృత్య దినోత్సవ లక్ష్యం. ఇంటర్నేషనల్ డాన్స్ కమిటీ ప్రవేశ పత్రం ఆధారంగా ప్రతీ ఏటా ఒక అద్భుతమైన నృత్య దర్శకుడు లేదా నర్తకుడిని ఎంపిక చేసి ఆ రోజు వారి సందేశాన్ని అందించడానికి ఆహ్వానించడం జరుగుతుంది. నృత్యం అన్నది సంగీతానికి, పాటకు అనుగుణంగా శరీర కదలికలను ప్రేరేపిస్తుంది. మానసిక ఉల్లాసానికి ఉపకరిస్తుంది. తమకు తెలియకుండానే ఆదిమ యుగం నాటి మనుషులు సంతోషం, దుఃఖం కలిగినప్పుడు శరీరాలను కదిలిస్తూ లయబద్ధంగా నృత్యం చేసేవారు. మానవ జాతి పుట్టుక దగ్గర నుంచి నేటి వరకు లక్షలాది ఏళ్ళుగా నృత్యం జన జీవనంలో భాగమైంది. ఆదిమ జాతులు వారు జరుపుకునే పండుగలలో నృత్యం అనేది అత్యంత ప్రాధాన్యత కల్గినది. మూలవాసుల ఆదిమ సంస్కృతికి చిహ్నం నృత్యం. ఆదివాసీల సంస్కృతి పరమైన సంబరాలలో నృత్యం ప్రధానమైనది. అదివాసీలు ప్రకృతిని, సూర్యుని, చంద్రుని దేవుళ్ళుగా భావించేవారు. అవి భ్రమణం చేస్తున్నాయని నమ్ముతున్న ఆదివాసీలు గుండ్రంగా తిరుగుతూ నృత్యం చేసే సంప్రదాయం అదిమ కాలపు సంప్రదాయానికి కొనసాగింపుగా పేర్కొంటున్నారు పరిశోధకులు. ఆదిమ తెగల గిరిజనులు ప్రత్యేకించి (గోత్రం పరంగా) కొన్ని జంతువులను మాత్రమే దేవుళ్ళుగా పూజిస్తూ వాటి మాంసాన్ని ముట్టరు. రాతి యుగం నాటి ఫ్రాన్స్, స్పెయిన్, ఇండియా వంటి దేశాలలోని కొండ గుహలలో ఆదిమానవుల వేట, నాట్యం, దృశ్యాలు కన్పిస్తున్నాయి. వీటిని బట్టి ఆదిమ కాలం నుండి నాట్యం అనేది ఆదిమ తెగల నుండి ఉద్భవించినట్టు తెలుస్తోంది. ఆదిమానవుడు ప్రకృతి శక్తులను శాంతింప జేయడానికి తను వశపరుచుకోవడానికి నృత్యాన్ని ఒక సాధనంగా అలవాటు చేసుకున్నాడు. కుల మత కట్టుబాట్లు, ప్రవృత్తి పెరిగిన కొలది నృత్య రీతి కూడా పెరిగింది. నేటికీ దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఇండియా వంటి దేశాలలోని ఆదిమ జాతుల్లో కనిపిస్తాయి. పరిణామ క్రమంలో నాట్యం నూతన కళాత్మకతను కొనసాగించడం భారత దేశంలో కనిపిస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలోని గోండు, కొలాము తెగలలో ప్రధానమైనది గుస్సాడీ నృత్యం. ఆ నృత్య పరిశోధకుడైన కనక రాజుకు 2020 గాను 'పద్మశ్రీ' పురస్కారం లభించడం సంస్కృతికి ప్రతిబింబమైన పురాతన నాట్య రీతులను వెలుగులోకి తేవడం అవసరం.

#### నృత్యం లేకుండా

ఆదివాసీలలో ఏ సంబురాలు జరుగవు. ఆదిమ తెగలతో ధింసా, గుస్సాడీ, రేలా, దండారీ, కొమ్ము నృత్యాలు కాగా ఆధునిక కాలంలో భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ, మణిపురి, మోహినిహట్టం మొదలైనవి మన దేశంలో బహుళ ప్రాచుర్యం పొందినవి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే నాగోబా జాతర సందర్భంగా కొత్త కోడళ్ళను కుటుంబంలో కలుపుకోవడానికి గోండు పెద్దలు పెద్ద కార్యక్రమం నిర్వహిస్తారు. ఆటపాటలతో ఆదివాసీలు నృత్యం చేస్తారు. ఆ ఆచారం ఆదిమ తెగల నుంచి సంక్రమించినదే. అంటే మానవుడు నృత్యం చేస్తూ తనను తాను దేవునికి సమర్పించుకునే వస్తువుగా భావించి ఉంటాడు. ఈ విధంగా నృత్యం తాంత్రిక పూజకు రెండు పార్శ్వాలుగా మారాయని చెప్పవచ్చు. మధ్యయుగ కాలంలో దేవాలయ నిర్మాణం ఒక ఉద్యమంలా తయారయింది. దేవాలయ నిర్మాణం వల్ల పుణ్యం లభిస్తుందని భావించిన రాజులు, సామంతులు ఎన్నో దేవాలయాలను నిర్మించి పోషణ కోసం మాన్యాలు, గోవులు, వస్తువులను దానం ఇచ్చేవారు. దేవాలయాలలో దేవదాసీలు ఉండేవారు. అందుకే ప్రాచీన దేవాలయాలలో అద్భుతమైన, సాంస్కృతికమైన శిల్పాలు దర్శనమిస్తాయి. తెలంగాణలోని కాకతీయులు నిర్మించిన రామప్ప దేవాలయంలో మార్గ నృత్య పద్ధతులైన స్థానక, దారి, కరణ, పిండి బంధ, నెమలీకలు కలిగిన ఆదివాసీల ప్రతిబింబాలు ఉన్నాయి. దక్షిణ భారత దేశంలోని దేశీ నృత్య పద్ధతులైన నక, హత్వ, గావునడలి, యోగిని, పేరిణి వంటి నృత్య శిల్పాలు ఉన్నాయి. మానసోల్లాసం, సంగీత రత్నాకరం, నృత్యరత్నావళి వంటి గ్రంథాలలో ఈ నాట్య పద్ధతులు కనిపిస్తాయి.

మన దేశంలోని దేవాలయాల్లో నృత్యానికి సంబంధించిన ఆనవాళ్ళు వివిధ భంగిమలలో శిల్పాలపై మలచబడి ఉన్నాయి. భారతీయ నాట్య ప్రపంచంలో భిన్నమైన జానపద నృత్యాలు, సింధు బాగోతుల వారు ఆడే ఆట, పులి నృత్యం, ఆదిలాబాద్ ఆదివాసీలు ఆడే దండారీ... ప్రాంతాల వారీగా ప్రత్యేకమైనవి. వీటిని బట్టి విడి విడిగా మన జీవితాలను ఊహించలేము. ప్రపంచవ్యాప్తంగా నాట్యానికి మానవ జీవితంలో విడదీయరాని బంధం పెనవేసుకుంది. నృత్యం నేడు వినోదాత్మక కళగా రూపుదిద్దుకున్నది. మారుతున్న కాలానికి శారీరక దేహదారుఢ్యం, ఆరోగ్యం పెంపొందించుకోవడానికి నాట్యంలో సరికొత్త విధానాలు ప్రవేశపెడుతున్నారు. భాగతీయ సంస్కృతి సంప్రదాయాలలో భాగమైన నృత్యకళను రక్షించుకోవాలంటే సంబంధిత నృత్య కళాకారులకు ప్రభుత్వం సరైన జీవన భృతి కల్పించాలి.



# జాతీయ పురస్కారాన్ని అందుకున్న వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ డాక్టర్ బాలు

**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి న్యూస్:** కామారెడ్డివెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ స్థాయి పురస్కారాన్ని గోదావరిఖని లో కామారెడ్డి రక్తదాతల సమూహ వ్యవస్థాపకుడు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా అవార్డ్ గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాలో తలసేమియా వ్యాధితో 200 ల మంది బాధపడుతున్నారని వారు చికిత్స నిమిత్తమై హైదరాబాద్ నిజామాబాద్ కు వెళ్లడం జరుగుతుందని వారి ప్రాణాలను కాపాడాలంటే 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం అని వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాలులను ఏర్పాటు చేసి 2500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేసినందుకు గాను ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగిందని ఈ సంస్థ నిర్వాహకులు డాక్టర్ సురభి శ్రీధర్ సహకరిస్తున్న రక్తదాతలకు మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు





## స్థానిక సంస్థల్లో భాజపా జెండా ఎగరవేస్తాం

**గడ్డం శ్రీనివాస్**

**బిజేపీ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు**

**ఎల్లారెడ్డి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చూపించాలని మెదక్ జిల్లా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు అధ్యక్షతన మేరకు సంఘటన– సంరచన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భారతీయ జనతా పార్టీ భవిష్యత్ కార్యాచరణ గురించి బూత్ కమిటీలు,నూతన మండల కమిటీల ఎన్నిక పార్టీ అభివృద్ధి లక్ష్యంగా కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం అవసరమైన ప్రణాళికను సూచనలు చేశారు.కాం గ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు తదితర సమస్యపై పూర్తిస్థాయిలో ప్రజలకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మరి బాలకిషన్, రాష్ట్ర నాయకులు బత్తిని దేవేందర్, కొద్దిసిమాది జిల్లా అధ్యక్షులు మహారాజుల మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమన్న గారి రాజ్మోహన్ రెడ్డి, హనుమాన్లు, దత్తురాం, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, పట్టణ అధ్యక్షులు రాజేష్, లింగంపేట అధ్యక్షులు క్రాంతి, నాగిరెడ్డిపేట్ అధ్యక్షులు శ్రీనివాస్, తాడ్వాయి అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే, బీజేవైఎం అధ్యక్షులు శంకర్,మండల నాయకులు ప్యాలలా రాములు, గజానంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సు'రక్షిత'మేనా..?

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):** ప్రజలకు తాగునీరు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వాలు గ్రామాల్లో మంచినీరు సరఫరా చేస్తున్నారు.కాగా నాగిరెడ్డిపేట మండలంలో ఎర్రారం గ్రామంలో మంచినీటి ట్యాంకు దుస్థితి ఇది. గ్రామంలోని ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలని,నీళ్ల ట్యాంకులను ఏర్పాటు చేయగా,గ్రామంలో మురుగనీరు అంతా కలిపి తాగునీటి ట్యాంకు వద్దకు వదిలేశారు.ఈ మురుగునీరు భూగర్భ జలాల్లో ఇంకి వాటినే గ్రామ ప్రజలు తాగే పరిస్థితి నెలకొనడంతో వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని మురుగునీరు కాలువను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## మానవత్వం చాటుకున్న పట్టణ అధ్యక్షుడు

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 28:** మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్ కలెక్టర్ కార్యాలయం వెళ్లేదారిలో ఎదురెదురుగా వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు కాగా అటుగా వెళుతున్న గుడుగుల శ్రీనివాస్ గమనించి గాయపడిన వారిని ప్రభుత్వాసు పత్రికి తరలించడం జరిగింది.



# అంతర్జాతీయ సహకార సంఘం 2025ను పురస్కరించుకుని సదస్సు

**చైర్మన్ మర్రి సదాశివరెడ్డి**

**ముఖ్య అతిథి రామ్మోహన్**

**రామారెడ్డి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ అడ్డూర్ ఎల్లారెడ్డిలో అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకుని జిల్లా సహకార శాఖ అధికారి రామ్మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సహకార సంస్థలు మెరుగైన ప్రపంచ నిర్మిస్తాయి అనే కాన్సెప్ట్ మీద మాట్లాడడం జరిగింది. సహకార సంఘము రైతుల శ్రేయస్సు కొరకు ఎల్లవేళలా పాటుపడుతుందని, సహకార సంఘము అన్ని విభాగాలలో కృషి చేస్తుందని తెలియజేశారు. ప్రపంచ సహకార సంవత్సరం 2025ని ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరముగా గుర్తించిందని, కావున సహకార రంగాలలో సభ్యులందరూ భాగం అయ్యి సంఘ కార్యకలాపాలలో భాగం పంచుకోవాలని, సంఘ అభివృద్ధి యే ధ్యేయంగా పాటుపడాలని కోరినారు. పి ఎస్ ఎస్ అడ్డూర్ ఎల్లారెడ్డి అధ్యక్షులు మర్రి సదాశివ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఈ సంఘం అభివృద్ధి చెందుతూ ఉందని, రైతులకు సిబ్బంది, పాలకవర్గం అందుబాటులో ఉంటూ ఎల్లవేళల రైతుల కొరకు కృషి చేస్తుంది అని, విత్తనాల సరఫరా, ఎరువుల సరఫరా, పురుగుమందుల సరఫరా,టర్పాలిన్అమ్మకములు,వరి ధాన్యం కొనుగోలు మొదలగు సేవలలో



సంఘం ఎప్పుడు రైతులకు అందుబాటులో ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి కార్యాలయ పర్యవేక్షకులు ఎస్. భూమయ్య ,సిడిసి చైర్మెన్ మహ్మద్ ఇర్షాదుద్దిన్, మానిటరింగ్ అధికారి యు. సాయిలు, కార్యదర్శి బైరయ్య, సంఘ డైరెక్టర్లు నారాయణరెడ్డి, బత్తుల రాములు, ప్రవీణ్ రెడ్డి, బి. భాస్కర్, ఉమామహేశ్వరరావు రైతులు సిబ్బంది లింగమూర్తి, భైరేష్, గంగరాజు, నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా కేంద్రంలో క్రిస్టియన్ శాంతి ర్యాలీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి (ఏప్రిల్ 28)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్ లో పాల్గంలో పర్యాటకులపై ముష్కరులు అమానుషంగా దాడి చేసి 28 మందిని ప్రార్థిస్తున్నాను ఘటనకు నిరసనగా క్రైస్తవులు నిరసన ర్యాలీ తీశారు సీఎస్ఐ చర్చ్ గ్రౌండ్ నుండి నిజాం సాగర్ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ తీశారు. భారతదేశంలో అన్ని మతాల వారు స్వేచ్ఛగా జీవిస్తున్న తరుణంలో ఉగ్రవాదులు చేసిన ఘాతుకాన్ని ముక్త కంఠంతో ఖండించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ కృపాకర్, రెవరెండ్ జోసెఫ్ కిషోర్, పాస్టర్ జోసెఫ్, పాస్టర్ స్టీవెన్ రమేష్, పాస్టర్ మోజెస్ మనోహర్, రెవరెండ్ ప్రకాష్ రెడ్డి, పాస్టర్ హొసన్నా పాస్టర్ దావీదు, పాస్టర్ ఐజక్, పాస్టర్ స్టీవెన్, దాసు, బ్రదర్ సతీష్,క్రిస్టియన్ నాయకులు ఇమ్మానియేల్ , పద్మారావు ,ఆనందరావు,రాజు సాగర్, డేవిడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్ఫార్మ్ ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**రెంజల్, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలం కందకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్ఫార్మ్ ను ధ్వంసం చేసి కాపర్ తీగలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని. కందకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ షేక్ గయానుద్దిన్ రెంజల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై చంద్రమోహన్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్ఫార్మ్ పరిశీలించి కాపర్ తీగలను దొంగతనం చేసిన వ్యక్తులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.





## అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**ఎస్సై మల్లారెడ్డి**

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి):** అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. మండలంలోని పోచారం వాగు పరివాహక ప్రాంతంలోని వదల్ పర్తి గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నట్లు గ్రామస్థుల సమాచారం మేరకు వాగు పరివాహక ప్రాంతంలో క్షేత్ర స్థాయిలో దాడిచేసి రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.లింగంపేట్ మండలంలోని ఎక్కపల్లి,అయ్యపల్లి గ్రామాలకు చెందిన ప్రవీణ్,భాస్కర్ లకు చెందిన ట్రాక్టర్లు మాలపాటి,శెట్పల్లి సంగారెడ్డిల మీదుగా రవాణా చేయడంతో గ్రామస్థుల సమాచారం అందిచడంతో ఎస్సై సిబ్బందితో వెళ్లి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.ఇసుక అక్రమ రవాణా గురించి తెలిసిన ప్రజలు డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

**రామారెడ్డి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)** సదాశివ నగర్ మండలం యాచారం గ్రామానికి చెందిన గబ్బర్ సింగ్ అనే యువకునికి వడదెబ్బతో ఆసుపత్రిలో చేరగా వారి కుటుంబ సభ్యుల సమాచారం మేరకుఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. యువకునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించడం జరిగింది బాధితుడు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని వైద్యులకు సహకరించాలని సూచించారు అలాగేఒత్తిడి గురి కా వద్దని సూచించడం జరిగింది వారి కుటుంబ సభ్యులకు వైద్యుల సూచన మేరకే మందులు వాడే విధంగా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్ సీనియర్ టిఆర్ఎస్ నాయకులు పెద్ద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



లండన్‌లో తప్పిపోయిన

# నిజామాబాద్ జిల్లా రెంజర్ల విద్యార్థి

## స్పందించిన సీఎంఓ

**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లాముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలండన్ లో తప్పిపోయిన తన కుమారుడు నల్ల అనురాగ్ రెడ్డి జాడ వెతికి తెలుసుకుని ఇండియాకు వాపస్ తెప్పించాలని విద్యార్థి తల్లి హరిత ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, చైర్మన్ తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ అనిల్ ఈరవత్రి కి సోమవారం వినతిపత్రం పంపారు. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన అనురాగ్ స్టూడెంట్ వీసాపై జనవరిలో లండన్ కు వెళ్ళాడు. యూకే లోని కార్డిఫ్ ప్రాంతంలో ఈనెల 25న సాయంత్రం నుంచి తన కుమారుడు జాడ తెలియకుండా పోయాడని హరిత తన వినతిపత్రం లో తెలిపారు. వెంటనే స్పందించిన చైర్మన్ తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ఈరవత్రి అనిల్ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ), జిఏడి ఎన్నారై అధికారులతో మాట్లాడారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఢిల్లీలోని విదేశాంగ శాఖకు, లండన్ లోని ఇండియన్ హై కమీషన్ కు లేఖలు రాశారు.

ఎల్ఆర్ఎస్ తెచ్చిన తంటా..

# వందల ప్లాట్లు నిషేదితా జాబితాలోకి!

## ఆందోళన చెందుతున్న సామాన్య ప్రజలు

## డాక్యుమెంట్లు అప్లోడ్ చేసిన మళ్లీ అదే తంతు..



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి):** సామాన్యులకు ఎల్ఆర్ఎస్ ఇప్పుడు కొత్త తంటాను తెచ్చిపెట్టింది. పైసాపైసా పోగు చేసుకుని ఇల్లు కట్టుకుందామని కొనుగోలు చేసిన ఇంటి స్థలాలు నిషేధిత జాబితాలో చూపిస్తుండడతో సామాన్యులు లబోదిబోమంటున్నారు.రెవెన్యూ,రిజిస్ట్రేషన్,గ్రామ పంచాయతీల మధ్య సమన్వయ లోపం సామాన్యుడికి శాపంగా మారింది.మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ దేవాలయం ఎదురుగా చినూర్ గ్రామ శివారు పరిధిలో ఓ వ్యాపారి పట్టా భూములను నాలా కన్వర్షన్ గా మార్చి వాటిని ప్లాట్లుగా ఏర్పాటు చేశారు.అందులో మొత్తం సుమారుగా 100 ప్లాట్లు ఉంటాయి.కానీ పట్టాదారుల నుంచి కొనుగోలు చేసిన ప్లాట్లను సైతం గుడ్డిగా ప్రొహిబిటెడ్ ప్రాపర్టీలో చేర్చారు.పట్టాదారుడు ఆ వంద ప్లాట్లను విక్రయించి వారి పేరు పేరిట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు.గతంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకాన్ని ప్రవేశ పెట్టి రెగ్యులరైజ్ పేరిట ప్లాట్ కి రూ.1000 చొప్పున ఫీజును చెల్లించుకుంది.అనధికార లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్. (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్)ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది.మొత్తం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఒకేసారి పరిష్కరించడానికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)ను అమలు చేయాలని నిర్ణయించినట్లుగా తెలిసింది.దాంట్లో భాగంగా చినూర్ గ్రామ శివారు పరిధిలో 100 ప్లాట్లకు గాను ఒక్క ప్లాట్లకు ఆమోదం ఇవ్వలేదని గతంలో అదే నాలా పత్రం మీద ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చారని,ఈ ఎల్ఆర్ఎస్ తో ఇప్పుడు ఈ ప్లాట్లన్నీ ప్రొహిబిటెడ్‌లోకి వెళ్లిపోయాయని,ఇల్లు నిర్మించుకుందామంటే పర్మిషన్ రావడం లేదని విక్రయదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కుంటలకు 200మీటర్ల దూరం వరకు ఉన్న భూములు సైతం ఎఫ్‌టీఎల్‌లో పెట్టారు.దీని ప్రభావం స్థలాల యజమానులపై పడింది.వాటిని వివాదమైన స్థలాలుగా ప్రచారం అవుతున్న పరిస్థితి ఉంది. దీంతో భూముల యజమానులు రెవెన్యూ,మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పరిస్థితి.ఇకనైనా అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా చూడాలని ప్లాట్ల యజమానులు కోరుతున్నారు.

### డాక్యుమెంట్లు అప్ లోడ్ చేసిన అదే తంతు...

ప్రొహిబిటెడ్ జాబితా నుంచి తీసివేయాలంటే అధికారులు వారికి కేటాయించిన డాక్యుమెంట్లను ఎల్ఆర్ఎస్ సైట్ లో అప్‌లోడ్ చేసినా,మళ్లీ ప్రొహిబిటెడ్ జాబితాలోకే చూపెడుతున్నాయని .దీంతో సామాన్యులు పరేషాన్ అవుతున్నారు.చట్ట పరంగా తమకు అన్నీ అనుమతులు ఉన్నా ఎందుకు ప్రొహిబిటెడ్‌లో పడ్డాయో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు సంప్రదిస్తే వారి దగ్గర కూడా సమాధానం లేదని వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియక తలలు పట్టుకుంటున్నారన్నారు. ప్రభుత్వం నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం విషయంలో ఒక వైపు ఒత్తిడి ఉండగా సమస్యల విషయంలో మాత్రం ఇటు జిల్లా యంత్రాంగం గానీ,టౌన్ ప్లానింగ్ డైరెక్టరేట్ కార్యాలయం కానీ పట్టించుకున్న పరిస్థితి లేదు.ఇష్టానుసారంగా ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చడం వల్ల ఇప్పుడు మంచి కన్నా చెడే ఎక్కువయ్యే పరిస్థితి ఏర్పడింది.

### సమస్యకు పరిష్కారం లభించేలా కృషి చేస్తా: ఎంపీడీఓ ప్రభాకర్ చారీ

మండల కేంద్రంలోని చినూర్ గ్రామా శివారు పరిదిలోని నల్ల పోచమ్మ ఆలయం ఎదురుగా ఉన్న వెంచర్ లో గల ప్లాట్లన్నీ నిషేదిత జాబితాలో పడ్డ విషయం వాస్తవం అని,ఇట్టి విషయం పై డివిజనల్ పంచాయితీ అధికారి సురేందర్ దృష్టికి తీసుకెళ్లగా మార్చి 23 న లేఔట్ ను డివిజనల్ పంచాయితీ అధికారి సందర్శించి వాటి పత్రాలను పరిశీలించి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పించామని అతి త్వరలో ఈ సమస్యకు పరిస్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.



**కష్టపడి మండల కేంద్రంలోని చినూర్ గ్రామా శివారు పరిధిలోని నల్ల పోచమ్మ ఆలయం ఎదురుగా ఉన్న వెంచర్ లో ఓ ప్లాటును కొనుగోలు చేశానని , ప్రస్తుతం ఈ ప్లాటు నిషేధిత స్థలంలో ఉందని అధికారులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాన ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్న నిషేధిత స్థలంలో వస్తుందని అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నామన్నారు.**

**-ఆవుసుల ఆంజనేయులు**

# హత్యయత్నంకు వివాహేతర సంబంధమే కారణం

## మాచారెడ్డి పోలీసుల దర్యాప్తులో వెల్లడి

## తన భార్య భర్తకే హత్యకు కుట్ర

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 28.** పాల్వంచ మండలం పరీదీపేట గ్రామ సమీపంలోని సోలార్ ప్లాంట్ వద్ద. బైక్ పై డ్యూటీకి వెళ్తున్న మాచ రెడ్డి మండల కేంద్రం ఘనపురం(ఎం) గ్రామానికి చెందిన సాడెం కుమార్ అనే యువకుడిని అయిదుగురు వ్యక్తులు అడ్డగించి, ఇనుపరాడ్లతో తలపై దాడి చేసి హత్యాయత్నం చేసి పరారయ్యారు. ఈ విషయం మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 122/2025 యు/ఎస్ఇసి 126(2), 109 ఆర్/ బి 3(5) బి.ఎన్.ఎస్, ఈ ఉదంతాన్ని చాలెంజీగా తీసుకున్న కామారెడ్డి జిల్లా పోలీసులు ఎస్పీ ఆదేశాల మేరకు, కామారెడ్డి ఏ.ఎస్.పి. ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి, దర్యాప్తు వేగవంతం చేయబడింది. దర్యాప్తులో మొత్తం అయిదుగురు నిందితులను పట్టుకొని విచారించగా, వారు తమ నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితుల్లో పిర్యాదిదారుడి భార్య సాడెం రేణుక కూడా ఉంది. తుది విచారణలో, వివాహితర సంబంధం నేపథ్యంలో రేణుక తన భర్త హత్యకు కుట్ర పన్నిన విషయం వెలుగులోకి వచ్చింది.ప్రధాన నిందితుడు కాంపల్లి మహేష్, స్వగ్రామమైన అల్వాల్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి వచ్చి, ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి గ్రామ సమీపంలోని గల లలితమ్మ గుడిలో పూజారి పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఇటీవల ఘనపురం గ్రామానికి చెందిన సాడెం రేణుకతో పరిచయం ఏర్పడి, క్రమంగా వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. రేణుక భర్త కుమార్ తమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించిన ఇద్దరూ కలిసి కుమార్ ను హత్య చేయాలని కుట్ర పన్నారు. కుమార్ మరణించిన తరువాత అతని ఆస్తిని అనుభవించాలని వారు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఈ కుట్రను అమలు పరచడానికి అల్వాల్కు చెందిన మహమ్మద్ అశ్వాక్కు రూ.15 లక్షల సుపారికి ఒప్పించి, అతనికి మరియు అతని అనుచరులైన ముబిన్, ఆమీర్, అన్వర్, మోసిన్లకు అడ్వాన్స్ గా రూ.2 లక్షలు ఇచ్చారు. వారి పదకం ప్రకారం, కుమార్ కార్యాలయానికి వెళ్లే మార్గాన్ని గుర్తించి, మాచారెడ్డి మండలం పరిధి పేట గ్రామ సమీపంలోని సోలార్ ప్లాంట్ వద్ద హత్యకు అనువైన ప్రదేశాన్ని ఎంచుకున్నారు. ఏప్రిల్ 28, 2025, 18:09 తేదీ 21.04.2025 ఉదయం, కాంపల్లి మహేష్, 'ట్యాక్ మరియు అతని అనుచరులు ముబిన్, ఆమీర్, అన్వర్, మోసిన్లు కలిసి కుమార్ని పరీదీపేట వద్ద వెంబడించి, రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచారు. తీవ్ర గాయాల కారణంగా కుమార్ రక్తపు మడుగులో పడిపోయాడు. అయితే, అదృష్టవశాత్తు, అదే సమయంలో కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తుల కంటపడటంతో నిందితులు అక్కడి నుండి పరారయ్యారు.ఈ కేసులో మొత్తం 5 మంది నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి ఒక కారు, ఒక ఆటో, ఒక గొడ్డలి, మోటార్ సైకిల్, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు. మిగతా పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పట్టుబడిన నిందితుల వివరాలు ఎ 1) కాంపల్లి మహేష్, వయసు: 33 సంవత్సరాలు, నివాసం అల్వాల్, మేడ్చల్ మల్కాజిగిరి 2) సాడెం రేణుక, వయసు: 32 సంవత్సరాలు, నివాసం: ఘనపూర్, మాచారెడ్డి మండలం ఎ 3) మహమ్మద్ అశ్వాక్ అహ్మద్, వయసు: 41 సంవత్సరాలు, నివాసం: టెంపుల్ అల్వాల్, మేడ్చల్ మల్కాజిగిరి ఏ4) మహమ్మద్ మూబిన్, వయసు: 34 సంవత్సరాలు, నివాసం: టెంపుల్ అల్వాల్, మేడ్చల్ మల్కాజిగిరి.ఎ 5) మహమ్మద్ యాకూబ్ ఏ ఆమీర్, వయసు: 27 సంవత్సరాలు, నివాసం: అల్వాల్, మేడ్చల్ మల్కాజిగిరి.ఈ కేసును సమర్ధవంతంగా చేదించడంలో కృషి చేసిన కామారెడ్డి రూరల్ సీఐ శ్రీ ఎస్. రామన్. మాచారెడ్డి ఎస్సై శ్రీ వై. అనిల్ మరియు క్రైమ్ టీం సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. సంఘర్షణలకు తావు లేకుండా, చట్టబద్దంగా న్యాయం జరగడం కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తున్నాం అని అన్నారు.





